# కవులు- కావ్యాలు,రచనలు-రచయితలు

- ★ ప్రాఙ్నన్నయ యుగం – క్రీ.పూ. 200 నుంచి క్రీ.శ. 1000 వరకు
- ★ నన్నయ యుగం – 11వ శతాబ్ది
- ★ శివకవి యుగం – 12వ శతాబ్ది
- ★ తిక్కన యుగం – 13వ శతాబ్ది
- ★ ఎఱ్ఱన యుగం – క్రీ.శ. 1300 – 1350
- ★ శ్రీనాథుని యుగం – క్రీ.శ. 1350 – 1500
- ★ కృష్ణరాయల యుగం – క్రీ.శ. 1500 – 1600
- ★ దక్షిణాంధ్ర యుగం – క్రీ.శ. 1600 – 1775
- ★ క్షీణ యుగం – క్రీ.శ. 1775 – 1875
- ★ ఆధునిక యుగం – క్రీ.శ. 1875 నుంచి

1. ప్రాఙ్నన్నయ యుగం భాష తెలుసుకోవడానికి ఆధారాలు?

జ. శాసనాలు

2. గుణాఢ్యుడు రచించిన కావ్యం?

జ. బృహత్కథ

3. గుణాఢ్యుడు కావ్య రచనకు ఉపయోగించిన భాష ?

జ. ప్రాకృతం

4. ‘గాథాసప్తశతి’ కావ్యాన్ని రచించింది?

జ. హాలుడు

5. గాథాసప్తశతి ఏ భాషలో రచించిన గ్రంథం?

జ. ప్రాకృతం

6. తెలుగు భాషా పదాలు ఏ కావ్యంలో మొదటగా కన్పిస్తాయి?

జ. గాథాసప్తశతి

7. క్రీ.శ. 1వ శతాబ్దికి చెందిన రచనలు?

జ. బృహత్కథ, గాథాసప్తశతి

8. తొలి తెలుగు మాట?

జ. నాగబు

9. తొలి తెలుగు మాట 'నాగబు' ఏ స్థూపంలో లభించింది?

జ. అమరావతి

10. రేనాటి చోళుల 33 గద్య శాసనాల్లో మొట్టమొదటి శాసనం?

జ. ధనుంజయుని కలమళ్ల శాసనం

11. తెలుగులో వచ్చిన మొట్టమొదటి పద్య శాసనం?

జ. అద్దంకి శాసనం

12. పండరంగని అద్దంకి శాసనంలో ఉన్న పద్యంలోని ఛందస్సు?

జ. తరువోజ

13. యుద్ధమల్లుని బెజవాడ శాసనంలో పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?

జ. మధ్యాక్కర

14. నన్నయ కంటే ముందు ఉన్న కవులు ?

జ. అయ్యనభట్టు, శ్రీపతిపండితుడు, చేతనభట్టు

15. విరియాల కామసానికి సంబంధించిన శాసనం?

జ. గూడూరు శాసనం

16. నన్నయ పేర్కొన్న గీతాలు?

జ. నాగీ గీతాలు

17. మార్గదేశి కవితలను గురించి తన రచనలో ప్రస్తావించిన కవి?

జ. నన్నెచోడుడు

18. ఊయల పాటలు, గౌడు గీతాలను ఏ రచనలో ప్రస్తావించారు?

జ. కుమారసంభవం

19. నన్నయ ఏ రాజు ఆస్థానంలో కవి?

జ. రాజరాజనరేంద్రుడు

20. భారతం కాక నన్నయ ఇతర రచనలు?

జ. ఆంధ్ర శబ్ద చింతామణి, రాఘవాభ్యుదయం, ఇంద్ర విజయం.

21. నన్నయ బిరుదులు?

జ. ఆదికవి, వాగను శాసనుడు

22. మహాభారతానికి మారుపేర్లు?

జ. పంచమ వేదం, జయసంహిత

23. నన్నయకు భారత రచనలో సహకరించిన వారు?

జ. నారాయణభట్టు

24. నన్నయ కంటే నన్నెచోడుడు ముందువాడు అని ప్రతిపాదించిందెవరు?

జ. మానవల్లి రామకృష్ణ కవి

25. భారతంలోని భాగాలను ఏవిధంగా విభజించారు?

జ. పర్వాలు

26. నన్నయ భారతానువాదంలో అనుసరించిన శైలి?

జ. కథా కథనం

27. భారతం ఏ ప్రక్రియకు చెందింది?

జ. ఇతిహాసం

28. అగ్నిదేవుడు దహించిన వనం?

జ. ఖాండవ వనం

29. తన బిడ్డలను కాపాడమని అగ్నిదేవుని ప్రార్థించిన ముని?

జ. మందపాలుడు

30. నన్నయ కవితా లక్షణాలు?

జ. ప్రసన్న కథాకలితార్థయుక్తి, అక్షర రమ్యత, నానారుచిరార్థ సూక్తి నిధిత్వం.

31. తొల్లిటి కథలను ఏమంటారు?

జ. ఇతిహాసం

32. వ్యాసుడు మహాభారతాన్ని ఏ భాషలో రచించాడు?

జ. సంస్కృతం

33. భారతానువాదంలో నన్నయ అరణ్య పర్వాన్ని ఎంత వరకు ఆంధ్రీకరించాడు?

జ. 4వ ఆశ్వాసం 142వ పద్యం వరకు

34. నన్నయ రచనగా గుర్తింపుపొందిన వ్యాకరణ గ్రంథం?

జ. ఆంధ్రశబ్ద చింతామణి

35. రాజరాజనరేంద్రుడు ఏ రాజవంశానికి చెందినవాడు?

జ. వేంగి చాళుక్యులు

36. పాల్కురికి సోమనాథుడు ఏ యుగానికి చెందిన కవి?

జ. శివకవి యుగం

37. నన్నయ రచించిన శాసనం?

జ. నందంపూడి శాసనం

38. నన్నయ కాలంలో గణితశాస్త్ర గ్రంథాన్ని అనువదించిన కవి?

జ. పావులూరి మల్లన

39. తెలుగులో మొట్టమొదటి ఛందోలక్షణ గ్రంథం?

జ. కవిజనాశ్రయం

40. 'కవిజనాశ్రయం'ను రచించిన కవి?

జ. మల్లియ రేచన

41. తెలుగు సాహిత్యంలో 'మార్గ-'దేశి' పదాలను కవిత్వ పరంగా వాడిన మొదటి కవి?

జ. నన్నెచోడుడు

42. నన్నెచోడుడు రచించిన తెలుగు కావ్యం?

జ. కుమారసంభవం

43. తెలుగులో తొలిసారి జాను తెనుగు, వస్తుకవిత అనే పదాలను పేర్కొన్న కవి?

జ. నన్నెచోడుడు

44. ఏ కవి మొదట ప్రబంధ శబ్దాన్ని పేర్కొన్నాడు?

జ. నన్నెచోడుడు

45. పాల్కురికి సోమనాథుడు ఏ శతాబ్దానికి చెందినవాడు?

జ. 13వ శతాబ్దం

46. శతక లక్షణాలు కలిగిన తొలి తెలుగు శతకం?

జ. వృషాధిప శతకం

47. విశేష వృత్త పద్యాలతో ఉన్న పాల్కురికి సోమన రచన?

జ. అనుభవసారం

48. 'బసవలింగ' అనే మకుటంతో పాల్కురికి సోమన రచించిన రచన?

జ. చతుర్వేదసారం

49. దేశి పద్ధతిలో తొలిసారి వెలువడిన స్వతంత్ర వీరశైవ పురాణం?

జ. బసవపురాణం

50. ''తెలుగు జాతి తొలి విజ్ఞాన సర్వస్వం'గా కీర్తి పొందిన పాల్కురికి సోమన రచన?

జ. పండితారాధ్య చరిత్ర

51. వృషాధిప శతకంలో ఉన్న వృత్త పద్యాలు?

జ. ఉత్పలమాల, చంపకమాల.

52. పాల్కురికి సోమనాథుని రచనలను తన పురాణావతారికలో పేర్కొన్న కవి?

జ. పిడుపర్తి సోమన

53. యథావాక్కుల అన్నమయ్య రచించిన శతకం?

జ. సర్వేశ్వర శతకం

54. తాను రచించిన ''కుమారసంభవం'' ను నన్నెచోడుని ఎవరికి అంకితం చేశారు?

జ. జంగమ మల్లికార్జున యోగికి

55. చెన్నమల్లు సీసాల్లోని సీస పద్యాలు ?

జ. 32

56. ద్విపద ప్రక్రియకు చెందిన రచనలు?

జ. బసవపురాణం, పండితారాధ్య చరిత్ర

57. శివ కవిత్రయంలోని కవులు?

జ. మల్లికార్జున పండితారాధ్యుడు, పాల్కురికి సోమనాథుడు, నన్నె చోడుడు.

58. పాల్కురికి సోమన ఏకవిని 'కవిమల్లుడు' అని కీర్తించారు?

జ. పండితారాధ్యుడు

59. పాల్కురికి సోమన ఏ భాషల్లో పండితుడు?

జ. తెలుగు, సంస్కృతం, కన్నడం

60. ఆంధ్ర దేశంలో శైవమత వ్యాప్తికి తమ జీవితాలను అంకితం చేసిన పండిత త్రయం?

జ. శ్రీపతి పండితుడు, మల్లికార్జున పండితుడు, మంచెన పండితుడు

61. ''చక్రపాణి రంగన'' రచన?

జ. నయనరగడ, నమశ్శివాయరగడ

62. బెజ్జమహాదేవి, గొడగూచి మొదలైన పాత్రలు ఉండే కావ్యం?

జ. బసవపురాణం

63. 'సకల నీతి సమ్మతం' గ్రంథ రచయిత?

జ. మడికి సింగన

64. తొలి తెలుగు రామాయణం?

జ. రంగనాథ రామాయణం

65. రంగనాథ రామాయణాన్ని రచించింది?

జ. గోన బుద్ధారెడ్డి

66. రంగనాథ రామాయణాన్ని ఏ ఛందస్సులో రచించారు?

జ. ద్విపద

67. గోనబుద్ధారెడ్డి ఏ శతాబ్దానికి చెందినవాడు?

జ. 13వ శతాబ్దం

68. సూర్యవంశపు రాజైన నిమికి ఆరవ సంతతి ?

జ. దేవరాతుడు

69. 'కౌశికుడు' అంటే ?

జ. విశ్వామిత్రుడు

70. గోనబుద్ధారెడ్డి రంగనాథ రామాయణాన్ని ఏ కాండ వరకు రాశాడు?

జ. యుద్ధ కాండ

71. తిక్కన ఏ కాలానికి చెందినవాడు?

జ. 13వ శతాబ్దం

72. తిక్కన ఏ వంశానికి చెందినవాడు?

జ. కొట్టరువు

73. నన్నయను "కవిత్వ విశారదుడని", "విద్యాదయితుడని" కొనియాడిన కవి?

జ. తిక్కన

74. తిక్కన ఎవరి ఆస్థాన కవి?

జ. మనుమసిద్ధి

75. తిక్కన మొదటి రచన?

జ. నిర్వచనోత్తర రామాయణం

76. తిక్కన నిర్వచనోత్తర రామాయణాన్ని ఎవరికి అంకితమిచ్చారు?

జ. మనుమసిద్ధికి

77. తిక్కన బిరుదులు?

జ. కవిబ్రహ్మ, ఉభయకవి మిత్రుడు

78. తిక్కన నిర్వచనోత్తర రామాయణాన్ని ఏమని పేర్కొన్నాడు?

జ. కావ్యం, కృతి, మహాకావ్యం

79. తిక్కన భారతాన్ని ఏమని పేర్కొన్నాడు?

జ. ప్రబంధ మండలి

80. తిక్కన అనువాదం చేసిన భారతం పర్వాలు ?

జ. 15 పర్వాలు

81. తన కవిత్వంలో తెలుగు పదాలను ఎక్కువగా వాడిన కవి?

జ. తిక్కన

82. "ఆంధ్రావళి మోదముంబొరయునట్లుగా" రచన చేయాలనే పట్టుదల ఉన్న కవి?

జ. తిక్కన

83. తిక్కన భారతం ఎవరికి అంకితం ఇచ్చారు?

జ. హరిహరనాథునకు

84. తిక్కన ఏ కాకతీయ రాజును సందర్శించాడు?

జ. గణపతిదేవుడు

85. తిక్కన భారతానువాదంలో అవలంబించిన శైలి?

జ. నాటకీకరణ, రసాభ్యుచితబంధం

86. 'ద్రౌపదీ నివేదన' ఉద్యోగపర్వంలోని ఏ ఆశ్వాసం నుంచి గ్రహించారు?

జ. తృతీయ అశ్వాసం

87. ''ఉభయ కవిత్వతత్త్వవిభవోజ్జ్వలుడు'' అని తిక్కనను స్తుతించిన కవి?

జ. మారన

88. 'జిగి బిగి' శైలి కలిగి ఉన్న కవి?

జ. తిక్కన

89. 'యజ్ఞం చివర దోష పరిహారార్థం చేసే కర్మ'ను ఏమంటారు?

జ. అవ బృథము

90. కంద పద్య రచనకు ప్రసిద్ధుడైన కవి?

జ. తిక్కన

91. తెలుగులో వచ్చిన తొలి కథా కావ్యం?

జ. దశకుమార చరిత్ర

92. మూలఘటిక కేతన రచనలు?

జ. దశకుమార చరిత్ర, ఆంధ్రభాషా భూషణం, విజ్ఞానేశ్వరీయం

93. దశకుమార చరిత్ర ఎవరికి అంకితం చేశారు?

జ. తిక్కన

94. తొలి తెలుగు వ్యాకరణ గ్రంథం?

జ. ఆంధ్ర భాషా భూషణం

95. తెలుగు భాషలో వెలువడిన మొట్టమొదటి ధర్మశాస్త్ర గ్రంథం?

జ. విజ్ఞానేశ్వరీయం

96. తిక్కన శిష్యుడు?

జ. మారన

97. మారన రచించిన రచన?

జ. మార్కండేయ పురాణం

98. ప్రథమాంధ్ర మహాపురాణం?

జ. మార్కండేయ పురాణం

99. మారన మార్కండేయ పురాణాన్ని ఎవరికి అంకితం ఇచ్చారు?

జ. నాగయ గన్ననికి

100. అష్టాదశ పురాణాల్లో మార్కండేయ పురాణం ఎన్నోది?

జ. ఏడవది

101. మంచన ఏ శతాబ్దానికి చెందిన కవి?

జ. 14వ శతాబ్దం

102. మంచన రచించిన కావ్యం?

జ. కేయూరబాహు చరిత్ర

103. 'విద్ధసాల భంజిక' అనే సంస్కృత నాటక రచయిత?

జ. రాజశేఖరుడు

104. 'కేయూరబాహు చరిత్ర' ని మంచన ఎవరికి అంకితమిచ్చారు?

జ. నండూరి గుండయామాత్యునికి

105. మంచన తన కేయూరబాహు చరిత్రలో వేటిలోని నీతికథలను గ్రహించారు?

జ. పంచతంత్రం, హితోపదేశం

106. మంచన శైలి?

జ. సరళమైన కథన శైలి

107. 'మతిహీనుడు' పాత్యాంశం కేయూరబాహు చరిత్రలోని ఏ ఆశ్వాసం లోనిది?

జ. ద్వితీయ

108. మంచన కేయూరబాహు చరిత్రలో మతిహీనుడెవరు?

జ. గర్గుడు

109. 'షోడశోపచారాలు' అంటే ఎన్ని రకాల సేవలు?

జ. 16

110. బెజ్జమహాదేవి ఎవర్ని తన కుమారునిగా భావించింది?

జ. శివుడిని

111. 'కమలాసన' బిరుదాంకితుడైన కవి?

జ. బద్దెన

112. 13వ శతాబ్దానికి చెందిన శతక కవి?

జ. బద్దెన

113. బద్దెన రచించిన శతకం?

జ. సుమతీ శతకం

114. 'నీతిశాస్త్ర ముక్తావళి' అనే రాజనీతి గ్రంథాన్ని రచించింది?

జ. బద్దెన

115. తెలుగులో మొదటి వచన కావ్యకర్త?

జ. కృష్ణమాచార్యుడు

116. తెలుగులో వచ్చిన మొదటి వచన కావ్యం?

జ. సింహగిరి నరహరి వచనములు

117. దినచర్య ఎలా ఉండాలో వివరించే 'చారుచర్య'ని, వైద్య నీతిని వివరించే గ్రంథాన్ని రచించిన వారు?

జ. అప్పనమంత్రి

118. శివదేవయ్య రచనలు?

జ. పురుషార్థసారం, నీతిశాస్త్రం, శివదేవధీమణీ

119. శివదేవయ్య ఎవరి వద్ద మంత్రిగా పని చేశారు?

జ. గణపతిదేవుడు, రుద్రమదేవి, ప్రతాపరుద్రుడు

120. రెండవ ప్రతాపరుద్రుని కాలానికి చెందిన వాడుగా భావిస్తున్న శతక కవి?

జ. శరభాంకుడు

121. శరభాంకలింగమా! అన్న మకుటంతో నీతి శతకం రాసిన కవి?

జ. శరభాంకుడు

122. కవిత్రయంలో చివరివాడు?

జ. ఎఱ్ఱన

123. ఎఱ్ఱన రచనలు?

జ. రామాయణం, హరివంశం, నృసింహ పురాణం

124. ఏ రచన అవతారికలో ఎఱ్ఱన రామాయణ రచనా ప్రసంగం ఉంది?

జ. హరివంశం

125. ఎఱ్ఱన ఏ శతాబ్దానికి చెందిన కవి?

జ. 14వ శతాబ్దం

126. ఎఱ్ఱన ఎవరి ఆస్థాన కవి?

జ. ప్రోలయ వేమారెడ్డి

127. ఎఱ్ఱన ఏ రచనల్ని ప్రోలయవేమారెడ్డికి అంకితం ఇచ్చాడు?

జ. రామాయణం, హరివంశం.

128. ఎఱ్ఱన రచనల్లో అలభ్య రచన?

జ. రామాయణం

129. ఎఱ్ఱన ఏ అవతారిక యందు భారతారణ్యపర్వశేష రచనా ప్రసంగం ఉంది?

జ. నృసింహ పురాణ అవతారిక

130. భారతానికి పరిశిష్ట గ్రంథం?

జ. హరి వంశం

131. ఎఱ్ఱన అహోబిల నృసింహ స్వామికి అంకితమిచ్చిన రచన?

జ. నృసింహ పురాణం

132. ఎఱ్ఱన అరణ్య పర్వంలో ఏ పద్యం నుంచి మొదలుపెట్టాడు?

జ. స్ఫురదరుణాంశు

133. ఎఱ్ఱన ఏ రచనలో పల్లె జీవితాన్ని మనోహరంగా వర్ణించాడు?

జ. హరివంశం

134. ఎఱ్ఱన బిరుదులు?

జ. శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు

SAKSHI

135. 'జడివాన' పాఠ్యభాగం హరివంశ పూర్వభాగంలోని ఏ ఆశ్వాసం లోనిది?

జ. ఏడవ ఆశ్వాసం

136. కుల పర్వతాలు ఎన్ని?

జ. ఏడు

137. ఎఱ్ఱన శైలి?

జ. వర్ణనా వైచిత్రి

138. ఇంద్రోత్సవం ఎవరి కాలం నుంచి ప్రారంభమైంది?

జ. వసువు

139. ఎఱ్ఱనకు సమకాలికుడైన కవి?

జ. నాచన సోమన

140. నాచన సోమన రచించిన గ్రంథం?

జ. ఉత్తర హరివంశం

141. నాచన సోమన బిరుదులు?

జ. సంవిధాన చక్రవర్తి, నవీన గుణసనాథ, సకల భాషాభూషణ

142. నాచన సోమన ఉత్తర హరివంశాన్ని ఎవరికి అంకితమిచ్చాడు?

జ. హరిహరనాథునికి

143. చంపూ రూపంలో వెలసిన తెలుగు రామాయణాల్లో మొట్టమొదటిది?

జ. భాస్కర రామాయణం

144. ప్రోలయ వేమారెడ్డి రాజధాని?

జ. అద్దంకి

145. కంపిలి రాజ్య ప్రతిష్టాపకుడు?

జ. హరిహర బుక్కరాయలు

146. హరిహర బుక్కరాయల ఆస్థాన కవి?

జ. నాచన సోమన

147. రావిపాటి త్రిపురాంతకుని రచనలు?

జ. త్రిపురాంతకోదాహరణం, మదన విజయం, అంబికా శతకం

148. 'సస్యానందము' అనే వర్ష శాస్త్ర గ్రంథ రచయిత?

జ. దోనయామాత్యుడు

149. 'దేవకీ నందన శతకము'ను రచించిన కవి?

జ. వెన్నెలకంటి జన్నమంత్రి

150. శ్రీనాథుడు ఏ శతాబ్దానికి చెందినవాడు?

జ. 14వ శతాబ్దం

151. శ్రీనాథుడు ఎవరి ఆస్థాన కవి?

జ. పెదకోమటి వేమారెడ్డి

152. శ్రీనాథుని బిరుదు?

జ. కవిసార్వభౌముడు

153. శ్రీనాథుని ఏ పద్యాలకు విశిష్ట స్థానం ఉంది?

జ. సీస పద్యాలు

SAKSHI